చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశ్వంభర, మేడిపల్లి : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన కిషన్ గత 20 రోజులుగా వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వ్యక్తి ని రోజు మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన నాయకులు మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్. జిల్లా కన్వీనర్ బంగారు దీపక్. ఎమ్మార్పీఎస్ భీమారం మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్. మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మణుగూరు గణేష్. మణుగూరు చక్రధర్. కరాటే శంకరన్న అంజన్న మరియు తదితరులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో పరామర్శించి ఆరోగ్య సమస్య లను అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని కిషన్ కు మనో ధైర్యాన్ని ఇచ్చారు.

పిల్లలకు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించాలి

విశ్వంభర, హైదరాబాద్ : పిల్లలకు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులపై కూడా ఉందని చిన్మయ మిషన్ ఇన్చార్జ్ స్వామిజీ సర్వేషనంద అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూ ఎరా జూనియర్ కాలేజ్, సెంట్ అడమ్స్ సంయుక్త ఆధ్వ ర్యంలో తల్లిదండ్రులతో ఓరియన్టేషన్ ప్రొగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో విద్యార్థులు , ప్రశ్చాత్య సంస్కృతి వైపు అడుగులు వేస్తున్నారని అందుకే వారిని పుస్తక పఠనం వైపు మళ్లించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల్లో సృ జనాత్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నేటి పిల్లలు ముబైల్ ఫోన్ వాడకం వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు., ముబైల్ వాడకాన్ని, ఫెస్బుక్లో పిల్లలు మునగకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది అన్నారు. పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో వి. శారద, స్వామి సంజన తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ బాధితులపై దయ చూపండి

- బాధితుడు చంద్రమౌళి గౌడ్

విశ్వంభర, నెల్లికుదురు: డయాలసిస్ బాధితులు జిల్లా కేంద్రాలకు వెళ్లి డయాల సిస్ చేయించుకోవలసి వస్తోందని సమీప మండల కేంద్రం నెల్లికుదురులో ఏర్పాటు చేయాలని బాధితుడు పెరుమాండ్ల చం ద్రమౌళి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ప్రతి మండలంలో డయా లసిస్ పేషెంట్లు చాలామంది ఉన్నారని వారు జిల్లా కేంద్రాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి రావడంతో ప్రయాణ బడలికతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీరియల్లో ఉండాల్సి రావడంతో బాధితులు భరించలేకపోతున్నారన్నారు.అధిక సంఖ్యలో పేదలు ఉండడంతో బస్సులలో వెళ్లి రావడం మరింత ఇబ్బందికరంగా ఉందన్నారు. దూర ప్రయాణ అలసట దీనికి తోడు ఇన్ఫెక్షన్ సమస్య లు అధికమవుతున్నాయన్నారు.డయాలసిస్ బా ధితులపై దయ చూపి ప్రభుత్వం ఆయా మండల కేంద్రాలలోని పీహెచ్సీలలో, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే డా.మురళీ నాయక్,ఎంపీ బలరాం నాయక్ కృషి చేయాలని చంద్రమౌళి గౌడ్ కోరారు.

శంషాబాద్ విమానాశ్రయంలో నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం

విశ్వంభర, శంషాబాద్ : శంషాబాద్ విమానాశ్ర యంలో బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం నిలిచిపో యిందని శంషాబాద్ ఎయిర్పోర్ట్ అధికారులు తెలిపారు.శంషాబాద్ నుండి లండన్ వెళ్లాల్సిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం ఇరాన్ గగనతలన్నీ మూసివేయడంతో నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం కారణంగా అనుమ తులు రాలేదంటున్న ఎయిర్ లైన్స్ అధికారులు రెండు గంటలుగా శంషాబాద్ ఎయిర్పోర్టులో రన్ వే పైననే నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం, రెండు గంటలుగా విమానంలోనే ప్రయాణికులు ఉండిపోయారు.

ప్లాస్టిక్ చైర్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

పరిశ్రమలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణ నష్టం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు

విశ్వంభర, రాజేంద్రనగర్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంమైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి పురం కాలనీలో ప్లాస్టిక్ చైర్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరు కున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింగ్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అగ్నిప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ గ్రామాన కార్యకర్తలు చైతన్యంతో ముందుకు రావాలి

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

విశ్వంభర, శంషాబాద్ : భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగు తున్న వేళ, శంషాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మహిళా మండలి భవనంలో జరిగిన సీపీఐ మండల నాలుగో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు. ఈ సభకు అన్నపు ప్రభు అధ్యక్షత వహించారు. మహాసభలో వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు. పా లమాకుల జంగయ్య మాట్లాడుతూ సీపీఐ వందేళ్లుగా దేశ ప్రజల కోసం పోరాడుతోందని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచే ఈ పార్టీ ప్రేరణ పొందింది. భవి ష్యత్తులో భూ సమస్యలపై, గిరిజన, దళితుల హక్కుల కోసం మరింత ఉద్ధ తంగా ఉద్యమాలు చేపట్టాలి ఇండ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున భూ పోరాటాలు తప్పవని ప్రతి కార్యక ర్త గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు వెలికి తీసి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారుపానుగంటి పర్వతాలు (సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు)అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాల వల్లే ఈ దేశానికి రాజ్యాంగ హక్కులు వచ్చాయని బడుగు వర్గాల కోసం పోరాడే ఏకైక పార్టీగా సీపీఐ నిలిచింది. పార్టీ శతాబ్ది సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు నిర్వహించాలి'' అని పేర్కొన్నారు.ఆర్. యాదగిరి (జిల్లా కార్యవర్గ సభ్యులు) వ్యాఖ్యల 'ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలే సీపీఐ లక్ష్యం మద్దతు ధరల కోసం, ఉపాధి హామీ, విద్య, ఆరోగ్య రంగాల్లో సరైన విధానాల కోసం ఉద్య మాలు కొనసాగుతాయి. ప్రతి కార్యకర్త ప్రజలలోకి వెళ్లాలి'' అని పేర్కొన్నారు.నర్రగిరి (మండల కార్యదర్శి) మాట్లాడా రు''మండలంలో పార్టీని బలోపేతం చేయాలన్నదే మా లక్ష్యం. గ్రామ స్థాయిలో కమిటీలను ప్రగాఢంగా ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమం చేస్తాం'' అన్నారు.*అన్నపు ప్రభు (సహాయ కార్యదర్శి) పిలుపు పార్టీ కేవలం ఉద్యమాలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకి వెళ్లి సామాజిక సేవలు కూడా చేయాలని యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం'' అని వివరించారు.ఇతర నాయకులు మాట్లాడుతూ జిలక రాజు ''ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ ధోరణులపై తీవ్ర నిరసన తెలపాలి. యువత ఉద్యోగాల కోసం పోరా టానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.నరేష్ నాయక్ ''ప్రతి గ్రామంలో పార్టీ కార్యాలయాలు ఉండేలా కృషి చేస్తాం. పార్టీ శతాబ్ది వేళ, చారిత్రాత్మక కృషికి ఇది అంకురార్పణ కావాలి'' అన్నారు.వెంకటేష్ ''పార్టీని యువతలో ప్రాచు ర్యం కలిగించాలి. విద్యారంగం, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది'' అన్నారు.కొత్త కమిటీ ఏర్పాటైంది.ఈ మహాసభలో 15 మందితో కూడిన సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నర్రగిరిని మండల కార్యదర్శిగా, అన్నపు ప్రభును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు నేతలు ప్రకటించారు. అనంతరం నాయకులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం జరిగింది. మహాసభ విజయవంతం చేయడంలో కార్యకర్తల కృషిని నాయకులు అభినందించారు.

ఆపరేషన్ కగారును తక్షణమే ఆపాలి

మావోయిస్టులతో చర్చలు జరపాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు

విశ్వంభర, శంషాబాద్ : ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.శంషాబాద్ ఎలైట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం నాడు జరిగిన విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యద ర్శి పాలమకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలులతో కలిసి ఆయన మాట్లాడారు మధ్య భారతంలో మా వోయిస్టుల మీద దారుణమైన హింసాకాండ కొనసాగించడం భారీ బలగాలను మోహరించి వారిని హతమార్చాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఆయన హితవు పలికారు మా వోయిస్టులు కూడా ఈ దేశ పౌరులేనని వారిని ఉగ్రవాదుల మాదిరిగా చూడకుండా వారు ఒక సైదాంతిక విధానం మీద పోరాటం చేస్తు న్న ఉద్యమకారులు లాగా చూడాలని ఆయన అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తప్పిదం కప్పిపుచ్చు కోవడానికి ప్రతిపక్షాల మీద నింద వేయడం సరైనది కాదని ఆయన అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కార్పొరే ట్ విద్యాసంస్థలు కాన్వెంట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేసి విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చడం దారుణమైన చర్యా అని ఆయన మండిపడ్డారు. విద్యను అంగట్లో సరు కులాగా మార్చిన ఈ ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠ శాలలను కళాశాలలను అభివృద్ధి చేయడంలో వెనుకబాటు పడుతున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు

- ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, ఫాదర్ కిషోర్

విశ్వంభర, శంషాబాద్ : శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శాంతికి యోగా మార్గదర్శకంగా నిలుస్తోంది," అని ఇన్ఫంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, డైరెక్టర్ ఫాదర్ కిషోర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శంషాబాద్లోని పాఠశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పీఈటీలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ ఆసనాలు ప్రదర్శించారు. పాఠశాల అసెంబ్లీ సందర్భంగా ఫాదర్ అమల్ మాట్లాడుతూ.యోగా అనేది ఆధునిక సంప్రదాయం కాదు. ఇది సనాతన భారతీయ సంస్కృతిలో భాగమైన శాస్త్రీయ సాధన. మహర్షి పతంజలి ప్రతిపాదించిన యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యా హార, ధారణ, ధ్యానం, సమాధి అనే ఎనిమిది దశల్లో యోగ సాధన సాగుతుంది. ఇది విద్యార్థుల జీవితాల్లో నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది, అని వివరించారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు తయారు చేసిన యోగా పిరమిడ్ ఆకృతులు అందరి దృష్టిని ఆకర్షించాయి. వాటిని ఫాదర్ అమల్, ఫాదర్ కిషోర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ. యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించడమే కాకుండా, సమాజానికి బలాన్ని ఇచ్చే శక్తివంతమైన సాధనం. ప్రతీ విద్యార్థి రోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని, పీఈటీలు వారికి మార్గదర్శనం చేయాలని సూచించారు.

పచ్చని ప్రకృతిని కోసం బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశ్వంభర, హనుమకొండ : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవా ల్లో భాగంగా మూడవ రోజు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, టీజీ ఎన్బీ శాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.ఈ సందర్భం గా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పచ్చని ప్రకృతిని కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. అలాగే యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి" అని పేర్కొన్నారు.టీజీ ఎన్బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ''డ్రగ్స్ పట్ల యువతలో సరైన అవగాహన పెరగాలి. డ్రగ్స్ అనే మహమ్మారిని అంతమొందించేం దుకు యువత ముందుండాలి'' అని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడు తూ, "డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. విద్యా ర్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిష్టతో ముందుకు సాగాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ గారు మరియు సిబ్బంది, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ తిరుపతి గారు, ఎన్సీసీ లెఫ్టినెంట్ స్వామి గారు మరియు సిబ్బంది , కళాశాల లెక్చరర్ నహేద గారు, నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి గారు, డీసీపీఓ ఇంచార్జ్ ప్రవీణ్ , ఎఫ్ఆర్ఓ రవి కృష్ణ గారు, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, సఖి అడ్మిన్ హైమవతి, నషా ముక్త్ భారత్ అభియాన్ కోఆర్డినేటర్ తేజస్విని, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది రాజేష్, రజిత, మానస స్వ ర్ణలత, కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు డ్రగ్స్ వ్యతిరేకంగా యువతలో చైతన్యం పెంచే ప్రయత్నం మొదలవుతుందని వివరిం చారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

అవగాహనతో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి

విశ్వంభర, కోదాడ: మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలలో భాగంగా కోదాడ రూరల్ పిఎస్ పరిధి జాతీయ రహదారిపై రామాపురం ఎక్స్ రోడ్ వద్ద సీఐ రజిత రెడ్డి ఆధ్వ ర్యంలో డ్రైవర్లకు, హమాలీలకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సం దర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఎక్కడైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించి నివారించడంలో సహ కరించాలని కోరారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుంది అన్నారు, ఆరోగ్యం పాలవుతారు, కుటుంబ పెద్ద అనారోగ్యం చెందితే కుటుంభం దిక్కుతోచని స్థితిలో పడుతుంది అన్నారు. ఈ మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలను గమనించాలని అవగాహన వాటితోటే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోజువారి కూలీ జీవనం గడుపుతూ వచ్చిన డబ్బులను మత్తు పదార్థాల కోసం వృధా చేసుకోవద్దని ఆర్థికంగా నష్టపోవద్దని సిఐ కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సై అనిల్ రెడ్డి పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

విశ్వంభర, కడ్తాల్: గ్రామాల అభివృద్ధి ప్రభు త్వం పెద్దపీట వేస్తుందని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభివృద్ధిలో రాజకీయాలకు చోటు లేకుండా ప్రజలంతా పాలుపంచుకోవాలని వారు కోరారు. కడ్తాల మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి సహకారంతో సిడిఎఫ్ నిధుల నుంచి రూ. 4 లక్షలతో నిర్మించే అంతర్గత మురుగు కాలువ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ లతో కలిసి యాట నర్సి హ్మా, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మా ట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నారు.సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవే రుస్తుందనీ అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలలో సిసి రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, పాఠశాల భవనాల నిర్మాణాలు, పలు అభివృద్ధి పనులు చే పడుతున్నట్లు భాస్కర్ రెడ్డి, నర్సింహ ,శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తులవిష్ణువర్ధన్, కంబాలపల్లి వీరయ్య, పట్నం కృష్ణ, ఎండి స్కైలాబ్, తుమ్మలూరు అర్జున్, మహేందర్, రవి, శ్రీను, వీరు, రాజేందర్ రెడ్డి, అశోక్, రాజు జలాలుద్దీన్ జలాలుద్దీన్, వెంకటేష్ వెంకటేష్, శివరాజు, యాదయ్య, పాల్గొన్నారు.

సివిల్ సప్లైస్ భవన్ ముందు ధర్నా చేస్తాం: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: రాష్ట్రంలో అధికార పార్టీ ఎంఎల్ఏలకు సివిల్ సప్లైయ్ ద్వారా రూ. 10 కోట్లు చేరాయని , సివిల్ సప్లైస్ టెండర్ల కుంభకోణంలో డబ్బులు ఢిల్లీకి వెళ్లాయని బీఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణం పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ భవన్ లో ఎర్రోళ్ల శ్రీనివాస్ , బొమ్మెర రామమూర్తి ,సుశీలా రెడ్డి ,కె .కిషోర్ గౌడ్ , వై .సతీష్ రెడ్డి ,అభిలాష్ రంగినేని లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వరి పంట టెండర్లను ప్రస్తావించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో కేటీఆర్ , హరీష్ రావు మాట్లాడినా ప్రభుత్వం స్పందించలేదని, నలుగురు బిడ్డర్స్ మాత్రమే టెండర్లలో పాల్గొన్నారన్నారు. క్వింటాల్ వడ్లకు రూ. 2007 గా ధర నిర్ణయించారని, అయితే ఇప్పటి వరకు ధాన్యం లిఫ్ట్ చేయకుండా మిల్లర్ల నుండి వసూళ్ళకు పాల్పడ్డారని ఆరోపించారు. ముఖ్యంగా మిల్లర్ల నుంచి బిడ్డర్ల అకౌంట్లలోకి నగదు బదిలీ అయిందన్నారు.సుమారు రూ. 1100 కోట్ల మేర కుంభకోణం జరిగిం దని పేర్కొన్నారు. ఈ విషయంలో విజిలెన్స్ కమీషన్ కు, ఏసీబీ కి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలే దన్నారు. ఈ టెండర్ల ద్వారా మొత్తం 7,500 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా కు చేరాల్సి ఉండగా, ఇందులో సగం కూడా రాలేదన్నారు. ఈ అంశం పై హైకోర్టులో బీఆర్ఎస్ పిల్ వేయగా, సీఎం, రాష్ట్ర మంత్రికి నోటీసులు ఇబ్బందన్నా రు. కౌంటర్ దాఖలు చేయడానికి 16 వాయిదాలు తీసుకున్నారని, అధికార పార్టీ నాయకులు అవినీతి చేయకపోతే కోర్టు వాయిదాలు ఎందుకు కోరుతున్నారో చెప్పాల ని మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోర్టు విచారణ నుండి ఎందుకు తప్పించుకుంటున్నారని అన్నారు. టెండ ర్లలో నిర్దేశించిన గడువు కన్నా బిడ్డర్లకు ఐదు సార్లు డెడ్ లైన్ పొడిగించారని, కాంగ్రెస్ పార్టీకి 1100 కోట్లు బిడ్డర్లు ఇచ్చారని, వీటికి సంబంధించి అన్ని ఆధారాలు కోర్టుకు సమర్పించామన్నారు. ఎమ్మెల్యేలు నైరాశ్యంలోకి వెళ్ళకుండా వారికి డబ్బులు ఇచ్చి బుజ్జగిస్తున్నారని ఆయన అధికార పార్టీని ఉద్దేశించి ఆరోపించారు. సివిల్ సప్లైస్ కుంభ కోణంలో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రతినిధులు కూడా ఉన్నారన్నారు. ఈ విషయంలో సివిల్ సప్లైస్ కుంభకోణంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లెటర్ రాశామని, ప్రతి కాంగ్రెస్ ఎమ్మెల్యేకు పది కోట్ల రూపాయల చొప్పున డబ్బులు ముట్టాయి కాబట్టే ఎవరూ ఏం మాట్లాడటంలేదని మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్రెడ్డి అన్నారు. ఇప్పటికైనా 1100 కోట్ల రూపాయలను సివిల్ సప్లైస్ ఖాతాలోకి జమచేయాలని ఈ విషయంపై త్వరలో సివిల్ సప్లైస్ భవన్ ముందు బీఆర్ఎస్ఆధ్వర్యంలో ధర్నా చేస్తామన్నారు.